అసెంబ్లీ సాక్షిగా చర్చిద్దాం : కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

విశ్వంభర, తెలంగాణ బ్యూరో :

నీళ్లపై నిగ్గు తేలాలంటే మామా, అల్లుడు అసెంబ్లీలో మాటా్లడాలని, దమ్ముంటే కేసీఆర్ ను సభకు తీసుకొచ్చి మాట్లాడిస్తే..వాస్తవాలు తెలుస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ స్పష్టం చేశారు. అసెంబ్లీ సాక్షిగా మీ పదేళ్ల పాలన, మా రెండేళ్ల పాలనలపై చర్చిద్దాం..దమ్ముంటే హరీశ్ రావు సవాల్ స్వీకరించి. కేసీఆర్ ను తీసుకుని రావాలి..కేసీఆర్ పదేళ్ల పాలనలో నీళ్ల వాటలో ఎన్ని వాడుకున్నారో చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. సోమవారం బల్మూర్ వెంకట్ సీఎల్సీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చట్టసభలోనే మీరు చేసిన తప్పుల లెక్కేంటో తేలూస్తాం రండి..తెలంగాణ ప్రయోజనాల పట్ల ఎవరి చిత్తశుద్ధి ఏంటో నిరూపించుకుందామన్నారు. పక్క రాష్ట్రం కోసం పదేళ్లు రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టింది ఎవరు..ఏపీకి వెళ్లి చేపల పులుసుకు చేతులు కడుకున్నది ఎవరు..ప్రజాభవన్ సాక్షిగా జగన్ తో కేసీఆర్, కేటీఆర్ చేసిన మంత్రాగం ఏంటీ..రెండేళ్లలో కంప్లీట్ చేస్తానన్న పాలమూరు ప్రాజెక్టు పదేళ్లైనా చేయలేదని ఆయన ప్రశ్నించారు. రూ.35 వేల కోట్లతో పూర్తయ్యే కాళేశ్వరంను లక్షకోట్లకు పెంచి దోచుకున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టును ఎవరి ప్రయోజనాల కోసం మూడేళ్లలో పూర్తి చేశారని ఎమ్మెల్సీ వెంకట్ ప్రశ్నించారు. హరీశ్ రావు మాట్లాడే ముందు ఆలోచించాలని, చంద్రబాబుకు నీళ్లు ఎలా దోచుకోవాలో చెప్పింది కేసీఆరే కదా? అని ఆయన ఆరోపించారు. పాలమూరు ప్రజలు మీరు చేసిన ధోకాకు సరైన బుద్ధి చెప్పారని, ఆ జిల్లా ప్రజల ప్రాపకం కోసమే కేసీఆర్ కొత్త డ్రా మా ఆడుతున్నారన్నారు. కేసీఆర్ సొంత ప్రాంతమైన గజ్వేల్ లో సగంమంది సర్పంచ్‌లను గెలిపించుకోలేకపోయారని బల్మూర్ వెంకట్ విమర్శించారు. పార్టీ నడపడంలో కేటీఆర్, హరీశ్ రావు ఫెయిల్ అయ్యారని, ఇద్దరు దద్దమ్మలనే అందుకే కేసీఆర్ బయటకు వస్తున్నారన్నారు. కేటీఆర్, హరీశ్ రావు బాగోతాలను కవిత బయటపెడుతోందని, వాటికి సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం కేటీఆర్, హరీశ్ రావుకు లేదని, మౌనంగా ఉంటున్నారంటే మీరు తప్పు చేసింది నిజమనే కదా అని బల్మూర్ వెంకట్ ప్రశ్నించారు.

పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జిగా ఫయాజుద్దీన్

విశ్వంభర,పెద్ద శంకరంపేట:

పెద్ద శంకరంపేట మండల ప్రాథమిక సహకార సంగం పర్సన్ ఇన్చార్జిగా. జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్టర్ ఫయాజుద్దీన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పేట పిఎసిఎస్ మాజీ చైర్మన్ సిద్ద సంజీవరెడ్డి. శాల వాళ్ళతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పేట పిఎసిఎస్ మాజీ చైర్మన్ సిద్ద సంజీవరెడ్డి. పిఎసిఎస్ సీఈవో రవీందర్.సిబ్బంది సాయి రెడ్డి పాల్గొన్నారు.

రైతులు, గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

విశ్వంభర.మహేశ్వరం : తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ సర్పంచులతో కిచ్చెన్న భేటీ. మాజీ సీఎం కెసిఆర్ బి ఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.తుక్కుగూడ కార్యాలయంలో 26 మంది కందుకూరు మహేశ్వరం మండలాల్లో గెలిచిన కాంగ్రెస్ సర్పంచులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలకు వచ్చే కేంద్ర, రాష్ట్ర నిధులు, 15వ ఆర్థికసంఘం నుంచి వచ్చే ఫండ్స్ వివరాలు, రైతులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చేరుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు.ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు – సన్నబియ్యం, మహిళా సంఘాల రుణమాఫీ, ఇంటింటికి ఉచిత విద్యుత్, అమ్మలకు బస్సు ప్రయాణం, ఏకకాలంలో రుణమాఫీ, రైతు భరోసా, సబ్సిడీలు, ప్రజా పాలనను అర్హులకు అందేలా చేయాలని నూతన పాలకవర్గాలకు కేఎల్ఆర్ సూచించారు.మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న అనేక సంస్థలు, కంపెనీల సి.ఎస్.ఆర్ ఫండ్స్, ఎస్ డి ఎఫ్ , రాష్ట్ర ప్రభుత్వం నిధులు అధికంగా వచ్చేలా కృషి చేస్తానని కెఎల్ఆర్ చెప్పారు. పేద కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యం అందించేందుకు ఎక్కువ శ్రద్ధ పెట్టాలని కేఎల్ఆర్ ట్రస్టు, లీడ్ ఇండియా ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని లక్ష్మారెడ్డి తెలిపారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం

విశ్వంభర,సూర్యాపేట:

సూర్యాపేట మండల పరిధిలోని పిన్నాయి పాలెం గ్రామ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం అట్టహా సంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనంతుల శ్యామ్ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ చింత భవాని మధు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.

జీవీఆర్ కరాటే అకాడమీలో బ్లాక్ బెల్ట్ ప్రదానోత్సవం

విశ్వంభర, నారాయణగూడ :

నారాయణగూడ లోని జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కరాటే విద్యార్థులకు బ్లాక్ బెల్ట్‌లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్న గౌడ్ హాజరయ్యారు. అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. బ్లాక్ బెల్ట్‌లు పొందినవారిలో మహిమ, ద్వైత, నివేది, ఆదిత్య, జెనజ, పర్వ్, ఆరిని, బృహతి ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ కరాటే విద్య శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ కరాటేను అభ్యసించవచ్చని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ మాస్టర్లు నర్సింగరావు, కరీం, అమృత రెడ్డి, గణ సంతోషిణి రెడ్డి, సుభాష్, మహేందర్, రాజు, నర్సింగ్ పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం

విశ్వంభర. మహేశ్వరం : మహేశ్వరం మండలం తుక్కుగూడ లో అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.హరిహర నామ స్మరణతో మారుమోగినట్టు తుక్కుగూడ ప్రాంతం18 మెట్టు గురు స్వామిని ఘనంగా సన్మానించిన స్వాములు .అయ్యప్ప అభిషేకం ఆభరణాల , బగ్గి పై అయ్యప్ప ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించిన 18వ నరికేల్ల గురు స్వామి పుంజాల హేమంత్ గౌడ్. అయ్యప్ప స్వామి అభిషేకం కార్యక్రమం పల్లకి సేవ నిర్వహించిన గురుస్వాములు శ్రీనివాస్ గౌడ్ ,ప్రభాకర్ గౌడ్ శంకరయ్య.వేణుగోపాల్ భజన మండలి రైన్ బజార్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం గురుస్వాములు శ్రీనివాస్ గౌడ్ సంతోష్ నిర్వహించి అనంతరం18వ మెట్టు పడిపూజ ఘనంగా నిర్వహించి అన్న విస్తరణ కార్యక్రమం చేశారు.

రైలు కార్యకలాపాల భద్రతపై సమీక్ష

విశ్వంభర, సికింద్రాబాద్:

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్ రైల్ నిలయంలో జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్‌తో పాటు వివిధ శాఖల ప్రధానాధిపతులు, సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ,గుంతకల్లు, గుంటూరు,నాందేడ్ డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు పాల్గొన్నారు. రైళ్ల సజావు నడక, లెవల్ క్రాసింగ్‌ల వద్ద భద్రత, సిబ్బంది అప్రమత్తత, భద్రతా నియమాల కట్టుదిట్టమైన అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రైవేట్ సైడింగ్‌లలో పనిచేసే భద్రతా సిబ్బందికి శిక్షణ, కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు.శీతాకాల సంసిద్ధతలో భాగం గా పట్ల వెంట చెట్ల పొదలను తొలగించి సిగ్నల్‌ల దృశ్యమానత పెంచాలని, కీలక క్రాసింగ్‌లు, పాయింట్లు, వంతెనలు, స్టేషన్ అప్రోచింగ్ పాయింట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. కోచ్‌లు, వ్యాగన్లకు పిరియాడికల్ ఓవర్‌హాలింగ్, రొటీన్ ఓవర్‌హాలింగ్ సకాలంలో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. దీనివల్ల భద్రతతో పాటు సమయపాలన మెరుగవుతుందని పేర్కొన్నారు. మెకానికల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, సిగ్నల్ అండ్ టెలికమ్యూ నికేషన్స్ విభాగాల భద్రతా కార్యాచరణ ప్రణాళికలను సమీక్షించారు. కీమెన్, ట్రాక్ పెట్రోలింగ్ సిబ్బందికి జీపీఎస్ ట్రాకర్లు, వాకీ టాకీలు, ఫాగ్ సిగ్నల్స్ వంటి భద్రతా పరికరాల లభ్యతను పరిశీలించారు.

నందిగామ గ్రామ సర్పంచ్‌గా ఎల్లగొని విక్రమ్ గౌడ్ ప్రమాణ స్వీకారం

విశ్వంభర, సంగారెడ్డి:

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని నందిగామ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన ఎల్లగొని విక్రమ్ గౌడ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. నందిగామ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన అధికారికంగా సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు.ప్రమాణ స్వీకారం అనంతరం నిర్వహించిన అభినందన సభలో పలువురు ప్రముఖులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాటా సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై విక్రమ్ గౌడ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ఎల్లగొని విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ, నందిగామ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ప్రజలందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

డీఈఓని కలిసిన అసోసియేషన్ నూతన కమిటీ

విశ్వంభర, భద్రాచలం:

భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నూతన కమిటీ సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) డి.యు. నాగలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఇటీవల ఏర్పాటైన నూతన కమిటీ సభ్యులు జిల్లా విద్యాశాఖాధికారిని కలసి తమ పరిచయాన్ని తెలియజేయడంతో పాటు అసోసియేషన్ లక్ష్యాలు, కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా డీఈఓ నాగలక్ష్మి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల దిశగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న పరిపాలనా సమస్యలు, విద్యార్థుల భద్రత, ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల అభివృద్ధి, ప్రభుత్వ ఆదేశాల అమలు వంటి పలు అంశాలపై కమిటీ సభ్యులు డీఈఓతో చర్చించ చగా ఆమె సానుకూలంగా స్పందిస్తూ నిబంధనల పరిధిలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు ప్రసాద్ బాబు, ముఖ్య సలహాదారు పలివెల రవికుమార్, అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఎస్.వి. కిషోర్, ట్రెజరర్ స్థానికొమ్ము చైతన్య రెడ్డి, ఉపాధ్యక్షులు బి.ఎన్.ఆర్., ఆశిక్ లైక్, కార్యవర్గ సభ్యులు సురేష్, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి

విశ్వంభర,సిద్దిపేట:

గ్రామస్తుల సంపూర్ణ ఆరోగ్యానికి తన వంతుగా కృషిచేస్తానని నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న హరీష్ అన్నారు. సోమవారం సర్పంచిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రోజే గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి ప్రజలకు వైద్య పరీక్ష లు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచే ప్రజలకు మెరుగైన సేవలందిం చాలనే లక్ష్యంతో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, తెలంగాణ సూపర్ స్పెషలిటీ డెం టల్ హాస్పిటల్ డాక్టర్ అరవింద్ కుమార్, ఆద్య ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ మాధవి సహకారంతో సుమారు 300మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గ్రా మంలోని ముగ్గురికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసేందుకు ఆద్య ఆస్పత్రి వైద్యులు సహ కరించారని చెప్పారు. భవిష్యత్‌లో అన్ని విభాగాల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమం విజయ వంతానికి కృషిచేసిన ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయికుమార్, వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాసరావు, ఏవో పరశురాం రెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు కిష్టని సుజాత గ్రామస్తులు పాల్గొన్నారు.

నాలాను పరిశీలించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

విశ్వంభర, అంబర్‌పేట్:

అంబర్‌పేట్‌నియోజకవర్గంలోని పటేల్ నగర్ చౌరస్తా నుంచి బాపూనగర్ వరకు ఉన్న నాలా పరివాహక ప్రాంతాన్ని సోమవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పరిశీలించారు. అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్ గౌడ్, అధికారులతో కలిసి నాలా పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా న్యూ పటేల్‌నగర్ సీ బ్లాక్ వద్ద నాలా వెడల్పు పెంచాలని హౌసింగ్ కార్పొరేషన్ పీడీ అశోక్ చక్రవర్తికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఏఈ హైమద్, ఏఈ మనిషా, సర్వేయర్ కిరణ్, బీఆర్ఎస్ అంబర్‌పేట్ డివిజన్ ప్రతినిధి మహేష్ ముదిరాజ్, సీనియర్ నేతలు ఆకుల మల్లేష్, ధరమ్, శ్రీకాంత్, రాజ్‌కుమార్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ సమస్య పరిష్కారానికి కృషి

విశ్వంభర,సిద్దిపేట:



గ్రామంలో ప్రతీ సమస్యను పరిష్కరించడానికి కృషిచేస్తానని రూరల్ మండలం రాంపూర్ గ్రామ సర్పంచి కోడూరు మమత-రాజు అన్నారు. సోమవారం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో స్పెషలాఫీసర్ ధర్మసాగర్ సర్పంచి రజితతో పాటు ఉప సర్పంచ్ అల్లం సాయిచరణ్, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచి మమత-రాజు మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. గ్రామంలోని ప్రతీ ఒక్కరి సూచనలు, సలహాలు స్వీకరిస్తానన్నారు. గ్రామస్తుల సహకారంతో మౌళిక సదుపాయలకు ప్రాధాన్యతనిస్తానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

విశ్వంభర, త్రిపురారం

త్రిపురారం గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల లతో యం పి డి ఓ విజయ కుమారి మరియు పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేంద్ర కుమార్ గెలిచిన సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లతో గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రిపురారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ గా గెలుపొందిన బైరం లక్ష్మీ కృష్ణ పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. అదే విధంగా మరియు ఉపసర్పంచ్,14 వార్డ్ మెంబర్లు కూడా ప్రమాణ స్వీకారం మోస్తంలో పాల్గొన్నారు. పలువురు వారిని శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బైరం లక్ష్మి కృష్ణ మాట్లాడుతూ.. నన్ను సర్పంచ్ గా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి గ్రామంలో అందుబాటులో ఉంటానని, గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, త్రాగునీరు, వైద్యం, విద్య ,డ్రైనేజీ మరియు సిసి రోడ్లు ఇతర సమస్యల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని తెలిపారు.

లాకప్ మృతి కేసులో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: మంద కృష్ణ మాదిగ

విశ్వంభర, హైదరాబాద్:

కోదాడకు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ లాక్‌అప్ మృతి కేసులో బాధ్యులైన పోలీసులపై కఠినచర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బాధితురాలు కర్ల లలితమ్మతో కలిసి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఎలాంటి ఫిర్యాదు లేకుండా రాజేష్‌ను నాలుగు రోజులపాటు అక్రమంగా అదుపులో ఉంచి తీవ్ర చిత్రహింసలు పెట్టారని, ఇది ఘోర మానవ హక్కుల ఉల్లంఘన అని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధాన బాధ్యుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం వివక్షతకు నిదర్శనమని ఆరోపించారు.ఈ కేసులో న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు.

గడ్డం వెంకటస్వామికి నివాళులు

విశ్వంభర,సూర్యాపేట:

సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం గడ్డం వెంకటస్వామి పోరాటం చేశారని ఆయన సేవలని కొనియాడారు.. ఆయన బాటలో పయనిస్తూ గడ్డం వెంకటస్వామి ఆశయాలను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఏ వో శ్రీధర్ రెడ్డి , డీఈవో అశోక్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, కలెక్టరేట్ సూపర్డెంట్లు, టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ దున్న శ్యామ్ పాల్గొన్నారు.